ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా, జెసి డాక్టర్ నవ్య

కార్పొరేషన్ భవన నిర్మాణానికి 'నిధుల గ్రహణం'

- రూ. 28 కోట్ల ప్రాజెక్టుకు బ్రేక్
- నిధుల లేమీతో నిలిచిపోయిన పనులు
- ఉద్యోగులకు తప్పని ఇబ్బందులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ నూతన భవన నిర్మాణం నిధుల కొరతతో నిలిచిపోయింది. రూ.28 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు దాదాపు 75శాతం పూర్తయినప్పటికీ, పెండింగ్ బిల్లులు విడుదల కాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. దీంతో కార్పొరేషన్ ఉద్యోగులు, ప్రజలు ఇరుకు గదుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పాత భవనంతో తిప్పలు

కర్నూలు నగరపాలక సంస్థ ప్రస్తుత భవనం 1978లో నిర్మించారు. 47 ఏళ్లు కావడంతో అది శిథిలావస్థకు చేరుకుంది. కారుతున్న పైకప్పులు, శిథిలమైన గోడలతో ఉద్యోగులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గతంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడం వల్ల దాదాపు 12 సంవత్సరాలు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో గడిచిపోయింది. మేయర్ రఘురాంరెడ్డి హయాంలో రూ. 9కోట్లతో కొత్త భవనానికి శిలాఫలకం వేసినప్పటికీ, నిధులు లేకపోవడంతో నిర్మాణం ప్రారంభం కాలేదు.

కొత్త భవనానికి శ్రీకారం, ఆపై గ్రహణం

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరపాలక సంస్థకు ఎన్నికలు జరిగాయి. కొత్త కౌన్సిల్ తీర్మానంతో నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 2022 ఆగస్టులో అప్పటి పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ రూ. 28 కోట్లతో జనరల్ ఫండ్ కింద నిధులు కేటాయించి శిలాఫలకం వేశారు. వైసిపికి చెందిన మునిస్వామి రెడ్డి ఈ పనిని దక్కించుకున్నారు. భవన నిర్మాణానికి అడ్డంగా ఉన్న పట్టణ పేదరిక నిర్మూలన విభాగం భవనం, కమిషనర్ ఛాంబర్ వెనుక గది, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్, పట్టణ ప్రణాళిక విభాగం గెస్ట్ హౌస్ వంటి వాటిని కూల్చి పనులు చేపట్టారు. నిర్మాణం వేగంగా సాగి దాదాపు 75శాతం పూర్తయింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో నూతన భవన నిర్మాణ పనులకు నిధుల విడుదల నిలిచిపోయింది. ప్రస్తుతం భవనంలో విభాగాల వారీగా పార్టీషన్లు, ప్లాస్టింగ్, తలుపులు, కిటికీలు వంటి పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి.

రూ.7 కోట్లు పెండింగ్ బిల్లులు, వెనకడుగు వేస్తున్న గుత్తేదారులు

ప్రస్తుతం గుత్తేదారులకు సుమారు రూ. 7 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. 2023లో రూ. 2కోట్లు చెల్లించినప్పటికీ, 2024 నుండి ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. రెండు అంతస్తుల వరకు స్లాబ్ పూర్తయింది. పుష్కర నిధుల కింద రూ. 9.5 కోట్లు నగరపాలక సంస్థ నూతన భవనానికి కేటాయించాలని కౌన్సిల్ తీర్మానం చేసినా, ఆదిలోనే నిలిచిపోయింది. ఈ బ్లాక్‌లో మేయర్, కమిషనర్, అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్, స్టాండింగ్ కమిటీ రూమ్‌లను ఉంచాలని ప్రణాళిక చేశారు. పాత భవనానికి అనవసరంగా మరమ్మతులు చేసి ప్రజాధనం వధా చేశారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. టేకు కలపతో చేసిన తలుపులు, కిటికీలు తొలగించి నాణ్యత లేని వాటిని అమర్చారని, పాతవి మాయం అయ్యాయని చర్చించుకుంటున్నారు.

త్వరలో బిల్లులు విడుదల

- ఎస్.రవీంద్రబాబు, కమిషనర్

గతంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల బిల్లులు, కొత్త భవన నిర్మాణానికి సంబంధించిన రూ.3 కోట్లబిల్లులు, ఇంజనీరింగ్ సెక్షన్‌కు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సిఎఫ్ఎంఎస్ నుండి నిధి పోర్టల్‌లోకి బిల్లులను మార్చాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు వచ్చాయి. డేటా అంతా అప్‌డేట్ చేస్తున్నాం. త్వరలో ఈ ప్రక్రియ పూర్తి చేసి, బిల్లులు గుత్తేదారుల అకౌంట్లలో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటాం. బిల్లులు విడుదలైన వెంటనే నూతన భవన నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమవుతాయి.

త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నా

- మేయర్ బివై.రామయ్య

నూతన భవన నిర్మాణానికి సంబంధించి దాదాపు రూ.6 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తే పనులు ప్రారంభమవుతాయి. పెండింగ్ బిల్లులు వచ్చేలా ప్రయత్నం చేయాలని కమిషనర్‌కు చెప్పాను. తన పదవీకాలంలోనే కొత్త భవన నిర్మాణం పూర్తి చేయాలని ఆశిస్తున్నాం. ప్రస్తుత పరిస్థితిని బట్టి, పెండింగ్ బిల్లులు విడుదల అయితేనే కర్నూలు కార్పొరేషన్ నూతన భవన నిర్మాణం పూర్తవుతుంది.

గ్రీవెన్స్ పట్ల అలసత్వం తగదు

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా - సర్వే శాఖ ఎడికి షోకాజ్ నోటీస్
- సర్వేయర్ల సస్పెండ్‌కు ఆదేశాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే గ్రీవెన్స్‌పట్ల అధికారులు అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సర్వే శాఖలో నెలకొన్న దరఖాస్తులను పరిష్కరించకపోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు శోకాజు నోటీసులు జారీ చేయాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య ను ఆదేశించారు. సమస్యలను పరిష్కరించని ఇద్దరు సర్వేర్లను వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను .. అధికారులు వారం రోజులు అర్జీలను చూడకుండా ఉంటే వారికి మెమోలు జారీ చేయాలన్నారు. తదుపరి డిసిప్లనరీ యాక్షన్ తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఒను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, డిఆర్ఒ సి.వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు

- ఉన్నతాధికారుల దష్టికి సమస్యలు - ఉపాధ్యాయ సంఘాలతో డిఇఒ సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగానే నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్‌పాల్ అన్నారు. బదిలీల్లో నెలకొన్న సమస్యలపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఉపాధ్యాయ సంఘాలకు హామీ ఇచ్చారు. సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల నేతలతో డిఇఒ సమావేశం ఏర్పాటు చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటి, ఎపిటిఎఫ్ 1938 రాష్ట్ర అధ్యక్షుడు హృదయ రాజు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్, మరియానందం, పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు కరుణానిధి, మూర్తి ,ఆపాస్ రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, ఎపిటిఎఫ్ 257 జిల్లా అధ్యక్షుడు రంగన్న లతోపాటు ఇతర సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఒ దష్టికి ఉపాధ్యాయ సంఘాల నేతలు పలు సమస్యలను తెచ్చారు. రాష్ట్రస్థాయి చర్చల సందర్భంగా హైస్కూల్లో 1:49 ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ప్రకారం అదనపు సెక్షన్ ఏర్పాటు చేస్తే రెండో పోస్టును కల్పించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో మాత్రం 56 మంది ఉపాధ్యాయులకు బదిలీల దరఖాస్తులను తిరస్కరించారన్నారు. వెంటనే వారందరికీ దరఖాస్తుకు అవకాశం కల్పించాలని డిఇఒ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే డిఇఒ స్పందిస్తూ 50 మంది ఉపాధ్యాయులకు బదిలీ దరఖాస్తులను స్వీకరిస్తామని హామీ ఇచ్చారు. రెండు డిఎస్‌సిల ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు పాత స్టేషన్ నుండి సర్వీస్ పాయింట్లను లెక్కించాలని డిఇఒ కు విన్నవించారు. గతంలో బదిలీల సమయంలో పాత స్టేషన్ ఆధారంగానే సర్వీస్ పాయింట్లను మంజూరు చేశారన్నారు. పిహెచ్ కేటగిరీ కింద ఉపాధ్యాయులకు సంబంధించి సర్టిఫికెట్ కొత్తవి తీసుకువస్తేనే అంగీకరిస్తామని చెప్పడం సరైనది కాదన్నారు. బదిలీల పాయింట్లలో సీలింగ్ విధానాన్ని ఎత్తివేయాలన్నారు. సాంకేతిక సమస్యల వల్ల కొంతమంది ఉపాధ్యాయుల బదిలీ దరఖాస్తులు స్వీకరించడం లేదని డిఇఒకు వివరించారు. ఈ సమస్యలన్నిటిపై డిఇఒ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రస్థాయిలో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రశాంతంగా బదిలీలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఉపాధ్యాయులను డిఇఒ కోరారు. అనంతరం డిఇఒ కార్యాలయానికి బదిలీల సమస్యలపై నెలకొన్న వాటిపై నిరసన తెలియజేసేందుకు వచ్చిన ఉపాధ్యాయులను ఉద్దేశించి డిఇఒ మాట్లాడారు. నిబంధనలకు అనుగుణంగానే బదిలీలను నిర్వహిస్తున్నామని డిఇఒ పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డిఇఒ ఇచ్చిన హామీతో ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన విరమించుకున్నారు.

ఉపాధ్యాయ సంఘాల నాయకులతో మాట్లాడుతున్న డిఇఒ శామ్యూల్ పాల్

విశాఖ ఉక్కు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- కలెక్టరేట్ ఎదుట కార్మిక, రైతు, ప్రజాసంఘాల నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని, తొలగించిన 4,500 మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కార్మిక, రైతు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు కార్మికుల స మ్మెకు మద్దతుగా కర్నూలు కలెక్టరేట్ ముందు కార్మిక, రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. సిఐటియు ఎఐటియుసి నగర కార్యదర్శులు సిహెచ్ సాయిబాబా, జి.చంద్రశేఖర్ అ ధ్యక్షతన వహించారు. సిఐటి యు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ , ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ 32 మం ది బలిదానాలతో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే ఉద్యమంతో ఏర్పాటయిన విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయరాదని, ప్రభుత్వ రంగంలోనే కొనసా గించాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధాన మంత్రి విశాఖ ఉక్కును ప్రయివేటుపరం చేయడానికి అనేక కుట్రలు పన్ను తున్నారన్నారు. రూ. 11,000 కోట్ల నిధులు మంజూరు చేసి వాటిని విశాఖ ఉక్కు పరిశ్రమ అభివృద్ధికి, కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ జీతాల కోసం వినియో గించరాదని అంక్షలు విధించడం ఎంతో దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపుతామని ఎన్నికల ముందు వాగ్దానం చేశారన్నారు. ఎన్నికల తర్వాత దానిని పట్టించుకోవడంలేదన్నారు. పైగా కొత్త స్టీల్ ఫ్యాక్టరీకి సొంత గనులు కేంద్ర ప్రభుత్వం కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే విశాఖకు సొంత గనులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాల్సిన ఎనిమిది నెలల పెండింగు జీతాలు చెల్లించాలని, తొల గించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం, రజకవృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి గురు శేఖర్, నాయకులు శేషాద్రి, శ్రీనివాసులు, ఐద్వా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అరుణ, అలివేలు, సిఐటియు నాయకులు రాముడు, విజయ్,సుధాకరప్ప, మహమూద్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు భాస్కర్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముందు నిరసన చేపడుతున్న నాయకులు

కలెక్టర్‌కు వినతి ఇస్తున్న జి.రామకృష్ణ, రైతులు

50 శాతం సబ్సిడీతో విత్తనాలివ్వాలి

కలెక్టర్‌కు ఎపి రైతు సంఘం వినతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఖరీఫ్ సీజన్‌కు అవసరమైనన్ని అన్ని రకాల విత్తనాలు 50శాతం సబ్సిడీతో ఇవ్వాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలను కూడా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషకు ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, జిల్లా నాయకులు ఆంజనేయులు కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం రుతుపవనాలు ముందుగానే వస్తున్నాయని, దీనికి అనుగుణంగా రైతులందరూ విత్తనాలు వేయడం కోసం సాగుకు సిద్ధం చేశారన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో పత్తి కందులు రకరకాల విత్తనాలు నాటు వేశారన్నారు. జిల్లాలో అత్యధికంగా పత్తి పంట సాగు చేసే పరిస్థితి ఉందని, ఆ తర్వాత మొక్కజొన్న, కందులు, వేరుశనగ, టమేటా, ఉల్లి తదితర పంటలు విస్తారంగా సాగు చేసే అవకాశం ఉందన్నారు. గత సంవత్సరం పొగాకు కూడా కొన్ని మండలాల్లో విస్తృతంగా సాగు చేశారన్నారు. ప్రభుత్వం ఆలోచించి రైతులకు అవసరమైన విత్తనాలు అందులో నాణ్యమైన విత్తనాలు సరిపడా చేయాలని వారు డిమాండ్ చేశారు. విత్తనాలు ఎరువులు రైతులకు సబ్సిడీతోని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఎరువులను ఫర్టిలైజర్ షాప్ వారు ఎమ్మార్పీ రేట్లకే అమ్మేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలనే అందేలా చూస్తామన్నారు.

మహానాడు చారిత్రాత్మకం

-పాలకవీటి విజయకుమార్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కడప గడపలో ఈనెల 27, 28, 29 తేదీలలో మహానాడును చారిత్రాత్మకంగా నిర్వహించుకుందామని, అందుకు వేలాదిగా కార్యకర్తలు తరలిరావాలని నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ్ కుమార్ అన్నారు. బిర్లా కాంపౌండ్ లోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 27 పార్టీ ప్రతినిధుల సభ పార్టీ విధివిధానాలు సిద్ధాంతాలు కార్యాచరణ పై కేడర్‌కు పార్టీ అధినాయకులు దిశా నిర్దేశం చేయనున్నారని చెప్పారు. 28న ప్రతినిధుల సభతో పాటు కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన ముసాయిదా తీర్మానంపై చర్చించనున్నారన్నారు.2910 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుండి నాయి బ్రాహ్మణులు పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

ఎండియు ఆపరేటర్ల ఉపాధికి గండి కొట్టొద్దు

కలెక్టరేట్ ఎదుట ఎండియూ ఆపరేటర్లు ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న పిఎస్,రాధాకృష్ణ

ఇంటింటికి రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్న ఎండియు ఆపరేటర్ల ఉపాధి గండి కొట్టొద్దని సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ అన్నారు. యధావిధిగా వారిని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొబైల్ డిస్పెన్సివ్ యూనిట్ ఆపరేటర్స్ ఎండియు యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్ నుంచి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ఆపరేటర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. ఆటో యూనియన్ కార్యదర్శి బి.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ధర్నాలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ ఆటో కార్మిక సంఘం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ ఎండియు ఆపరేటర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.కేశవయ్య, ప్రధాన కార్యదర్శి అక్బర్ వలి లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను ఎండియు మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ ద్వారా నేరుగా ప్రజలకు సరఫరా చేశారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ వ్యవస్థను రద్దుచేసి వేలాదిమంది ఆపరేటర్లను అసిస్టెంట్ తొలగించడం దారుణమన్నారు. తొలగించిన ఆపరేటర్లను అసిస్టెంట్లను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు న్యూ సిటీ కార్యదర్శి సిహెచ్ సాయి బాబా, నాయకులు యేసు, ఆ యూనియన్ కోశాధికారి మహమ్మద్ రఫీ, ఆటో యూనియన్ సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి పి మహమూద్, న్యూ సిటీ ఆటో యూనియన్ నాయకులు మాలిక్‌బాష, పెద్దకర్ణ, శీను, సిఐటియు నాయకులు ఏసు, డి.కుమార్, ఎండి యు నాయకులు మహేంద్రరెడ్డి, ఎస్.చాంద్, షకీల్, నవీన్, సతీష్, తంబల, రవికుమార్, మహేష్ నాగేష్, తదితరులు పాల్గొన్నారు

ఒకే ఒక్క వినతి స్వీకరణ!

ప్రజాశక్తి-సి బెళగల్

సి.బెళగల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పురుషోత్తం సోమవారం మీ కోసం కార్యక్రమం చేపట్టారు. అయితే ఒకే ఒక్క వినతి రావడంతో ప్రతి సోమవారం నిర్వహించే ఈ పరిస్కార వేదికకు స్పందన కరవు అవుతున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా వచ్చిన ఒకే ఒక్క వినతి బ్రాహ్మణ దొడ్డి ఈడిగ దేవమ్మ వలస వెళ్లి జీవనం సాగిస్తుండగా తమ సర్వే నంబర్ 16 /ఏ 2 లో 1.66 భూమివుందని, ప్రస్తుతం ఆ భూమీ ఓ సైనికుడికి ప్రభుత్వం దారాదత్తం చేసింది. అనుభవంలో ఉండగా రీ సర్వేలో భాగంగా దేవమ్మ భూమి అక్రమ బధలాయింపుపై ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ స్పందించి పరిశీలన చేపట్టి దేవమ్మకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు.

కడపలో మహానాడు నిర్వహిస్తే వైసిపికి ఉలుకెందుకు..?

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కడపలో టిడిపి మహానాడు నిర్వహిస్తుంటే వైసిపి నేతలకు ఉలికెందుకని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సూటిగా ప్రశ్నించారు. కోడుమూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి, ఆకెపోగు ప్రభాకర్, డాక్టర్ కెవి.సుబ్బారెడ్డిలతో కలిసి టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిడిపి ఆవిర్భావం (1982 మార్చి 29) నుండి పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి. రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ వార్షిక కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకునే నిమిత్తం మే 27, 28, 29 తేదీలలో టిడిపి మహానాడు వేడుకను రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇది గత 40 సంవత్సరాలుగా కొనసాగుతుందని అన్నారు. ఈ సంవత్సరం మహానాడు వేడుకలను కడప జిల్లాలో నిర్వహించాలని తలపెట్టినట్లు తెలిపారు. కొంతమంది వైసిపి నాయకులు మహానాడు వేడుకలపై ఆ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడాన్ని తిక్కారెడ్డి తప్పుపట్టారు. కడప జిల్లా కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే ఉందనే విషయాన్ని వైసిపి గుర్తించుకోవాలని అన్నారు. వారనుకుంటున్నట్లు ఎలాంటి రాజకీయ దురుద్దేశాలు ఇందులో లేవని, టిడిపి కడప జిల్లాలలో విజయం సాధించినందున ఆ ప్రాంతానికి సంబం ధించిన టిడిపి నాయకులు, కార్యకర్తల ఆహ్వానం మేరకే కడప జిల్లాలో మహానాడు జరుగుతుందని పునరుద్ఘాటించారు. అంతకు ముందు టిడిపి జీవితకాల సభ్యత్వం (లక్ష రూపాయలు) తీసుకున్న 24 మంది నాయకులకు తిక్కారెడ్డి శాశ్వత సభ్యత్వ కార్డులను అందజేశారు. ఈ శాశ్వత సభ్యత్వం రుసుం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధికి చేరుతుందని వివరించారు. ఈ సంక్షేమ నిధి నుండి పార్టీ కార్యకర్తలను ఆపత్కాల సమయంలో ఆదుకోవడం, వారి కుటుంబ సభ్యులలో ఎవరైనా అనుకోని సంఘటనలలో ప్రమాదవశాత్తు మృతి చెందిన పార్టీ కుటుంబాలకు, వారి పిల్లల భవిష్యత్తుకు సద్వినియోగిస్తామన్నారు. కర్నూలు జిల్లాలో 24 మంది శాశ్వత సభ్యత్వం తీసుకున్న వారందరిని అభినందించారు. మే నెల 27, 28, 29 తేదీలలో కడపలో జరుగనున్న మహానాడుకు కర్నూలు జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో హాజరు కావాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్, డివిఎంసి మెంబర్ మద్దిలేటి, హెచ్‌డిసి మెంబర్ రామాంజనేయులు, నాయకులు బుగ్ర వెంకటేష్, చంద్రశేఖర్, పి. హనుమంతరావు చౌదరి, ఎల్‌వి.ప్రసాద్, మందా అఖిల్, పేరపోగు రాజు తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పి.తిక్కారెడ్డి

అప్రమత్తంగా ఉండండి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నాలుగు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖల అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తెలియజేస్తూ నష్టం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

రెండు అరుదైన శస్త్ర చికిత్సలు

- జిజిహెచ్ సూపరిండెంట్, సర్జరీ విభాగం హెచ్ఒడి అభినందలు

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సర్జరీ విభాగంలో పోర్టల్ హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న ఇద్దరు మహిళా రోగులకు శస్త్ర చికిత్స విభాగం ప్రొఫసర్ డాక్టర్ రామకృష్ణ నాయిక్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ డాక్టర్ జయరాం, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సబీరా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మన్సూర్‌బాషా బృందం శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సర్జరీ విభాగంలో పాములపాడుకు చెందిన ఎలిషారాణి (15 ఏళ్ల) వాంతుల్లో రక్తస్రావం వంటి లక్షణాలతో ఆసుపత్రిలో చేరారు. ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా అన్నవాహిక వేరిసెస్‌తో కూడిన పోర్టల్ హైపర్‌టెన్షన్‌గా నిర్ధారణ అయ్యింది. హెమోగ్లోబిన్ 6 గ్రాములు, ప్లేట్లెట్ కౌంట్ 60,000కు పడిపోవడంతో ఎండోస్కోపిక్ బ్యాండ్ లిగేషన్ చేశారు. అనంతరం స్ప్లీనోరీనల్ షంట్ శస్త్ర చికిత్స నిర్వహించడంతో ప్లేట్లెట్ కౌంట్ 5 లక్షలకు పెరిగి లక్షణాలు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. మరొక పేషెంట్ అనంతపురం జిల్లా బాలవెంకటాపురంకు చెందిన పర్వీన్ 29 ఏళ్ల గర్భాశయ రక్తస్రావంతో ఆసుపత్రికి వచ్చారు. ఇది పోర్టల్ హైపర్‌టెన్షన్‌కు అరుదైన ప్రదర్శన. ఎండోస్కోపీలో ఈమెకు కూడా అన్నవాహిక వేరిసెస్ గుర్తించి బ్యాండ్ లిగేషన్ అనంతరం శస్త్ర చికిత్సా పరిశీలనలో పెద్ద పరిమాణంలో కొల్లా టెరల్స్ , పోర్టల్ క్యావెర్నోమా గుర్తించినట్లు తెలిపారు. స్ప్లీనెక్టమీ నుంచి నిర్వహించగా, స్ప్లీన్ బరువు 1.5 కిలోలుగా నమోదు అయ్యింది. ప్రాథ మికంగా 50,000గా ఉన్న ప్లేట్లెట్ కౌంట్ ఆపరేషన్ అనంతరం 4 లక్షలకు పెరిగి శస్త్రచికిత్సను విజయ వంతంగా నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్సలో డాక్టర్ ప్రణీత్, పీజీలు అనస్తీషియా విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మురళి ప్రభాకర్, అసిస్టెంట్ ప్రొఫె. సర్లు డాక్టర్ రఘు ప్రవీణ్ డాక్టర్ సంధ్య పాల్గొన్నారు. సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ పి. హరిచరణ్ జిజిహెచ్ సూపరిండెంట్‌డాక్టర్‌కె. వెంకటేశ్వర్లు శస్త్రచికిత్స బృందాన్ని అభినందించారు.

శస్త్రచికిత్స చేసిన వారితో సూపరిన్‌టెన్‌డెంట్ , వైద్యులు, సిబ్బంది

ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న కార్మికులు

చాలీచాలని వేతనాలతో బతికేదెలా..?

- మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్లు

ప్రజాశక్తి - ఆదోని

చాలీచాలని వేతనాలతో ఎలా బతికేది అంటూ, ఎన్ని విన్నపాలు చేసినా పట్టించుకునే వారే లేరా అంటూ మున్సిపల్ ఇంజినీరింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంగా విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ కనీస వేతనం కూడా నోచుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. సోమవారం ఎమ్మెల్యే పార్థసారథి క్యాంపు కార్యాలయం ముందు నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారం దిశగా కృషి చేయాలని నినాదాలు చేశారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే పార్థసారథి స్పందిస్తూ... ఇంత తక్కువ వేతనాలతో ఎలా బతికేది, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అక్కడి నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకొని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందజేశారు. యూనియన్ నాయకులు పీరా సాహెబ్ ,సోమన్న, హమీద్, కృష్ణమూర్తి మాట్లాడారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, విధుల్లో చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. సీనియార్టీ ఆధారంగా రెగ్యులర్ చేయాలని ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తమ సహనాన్ని పరీక్షించవద్దని, అవసరమైతే పూర్తిస్థాయిలో సమ్మెలోకి వెళ్లి తాగునీటి సరఫరా, వీధిలైట్లకు విద్యుత్ సరఫరా నిలిపివేసేందుకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. జూన్ 1 వరకు వేచి చూస్తామని, అప్పటికీ స్పష్టమైన హామీ రాకపోతే సమ్మెలోకి వెళ్తామని తెలిపారు. ఉద్యోగ, కార్మికులు కర్రెప్ప, రామాంజి, కైలాష్, వీరేష్, బాష ఉన్నారు.

కోట్లను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


డోన్ ఎమ్మెల్యే కోట్లతో టిడిపి నాయకులు

టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డిని టిడిపి నాయకులు కలిశారు. సోమవారం టిడిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, ముగతి వీరారెడ్డి, అడ్వకేట్ కెటి.మల్లికార్జున, మల్కాపురం పురుషోత్తమ రెడ్డి, మాజీ ఎంపిటిసి కడివెల్ల లింగన్న, ఆత్మ మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, కె.తిమ్మాపురం కురుమన్న, రాయచోటి సుధాకర్ రెడ్డి, మాసుమాన్ దొడ్డి బోయ శ్రీనివాసులు, గుడికల్ కోలంట్ల నాగరాజు, నడువులయ్య, కడివెళ్ల బడే సాబ్, గోపాల్ కోట్లను కలిశారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడారు. కడపలో మహానాడు నిర్వహిస్తున్నట్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తోనే సంక్షేమం సాధ్యమని, అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఎన్నో ఘన విజయాలు సాధించిందని చెప్పారు.

వాల్మీకి భూమికి న్యాయం చేయండి

- మాచాపురం వాల్మీకి పెద్దలు

ప్రజాశక్తి - నందవరం

వాల్మీకి మహర్షి భూమికి న్యాయం చేయాలని మాచాపురం గ్రామం వాల్మీకి నాయకులు కోరారు. సోమవారం తహశీల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలో గతంలో వాల్మీకి పెద్దలందరూ కలిసి వాల్మీకి మహర్షి పేరుపై 5 (సర్వే నెంబర్ 143లో) ఎకరాల పొలాన్ని కేటాయించారని తెలిపారు. ఆ పొలాన్ని గ్రామంలో ఒక పెద్ద మనిషి కౌలుకు చేసేవారని చెప్పారు. ఆయన ఎకరాకు రూ.10 వేల చొప్పున కౌలు చెల్లించేవారని, ప్రస్తుతం 2025 సంవత్సరానికి కాను కౌలు నగదు ఇవ్వాలని గ్రామ వాల్మీకి నాయకులు కోరగా ఇవ్వటానికి నిరాకరించారని తెలిపారు. 'ఆ పొలం నా పేరుపై రిజిస్టర్ అయింద'ని ఆయన అంటున్నట్లు చెప్పారు. వాల్మీకి మహర్షి భూమిని కౌలుకు చేస్తూ ఇన్ని రోజులుగా నగదు చెల్లిస్తూ ఇప్పుడు ఆయన అలా మాట్లాడడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. ఆయన పేరుపై ఎక్కిన భూమిని తిరిగి వాల్మీకి మహర్షి పేరుపై ఎక్కించాలని అధికారులను కోరారు. కోటేశ్వరరావు, మద్దిలేటి, రామాంజనేయులు, శాంతి, దేవేంద్ర, తిక్కన్న, బి.రామాంజనేయులు, రామచంద్ర పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పాలకుల నిర్లక్ష్యం...

- రోడ్లు, డ్రెయినేజీ కరువు
- కాలనీ బురదమయం
- అమరావతిలో కష్టాలెన్నో..?

ప్రజాశక్తి - ఆదోని

శివారు ప్రాంతాలపై పాలకుల నిర్లక్ష్యం కనపడుతూనే ఉంది. శివారు కాలనీల్లో పేదలు, దినసరి కూలీలు, ముస్లిం, మైనార్టీలు, దళితులు నివాసం ఉంటున్నారు. గత 20 ఏళ్ల క్రితం అమరావతి నగర్, విజయ భాస్కర్ రెడ్డి నగర్, వైఎస్ఆర్ కాలనీ ప్రాంతాలు ఏర్పడ్డాయి. అద్దెలు చెల్లించుకోలేని, సొంత గూడు లేని పేదలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించడంతో అక్కడికి వెళ్లి నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. స్థానిక నాయకులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేయాల్సి ఉంది.

అమరావతి నగర్‌లో బురదమయమైన రోడ్డు

అమరావతి నగర్‌లో కష్టాలు

ఆదోని పట్టణ శివారులోని వ్యవసాయ మార్కెట్ యార్డు రోడ్డులో అమరావతి నగర్ ఉంది. కాలనీ విస్తీర్ణం పెరిగే కొద్ది న్యూ అమరావతి కాలనీలో కూడా నివాసాలు పెరిగాయి. జిన్నింగు ఫ్యాక్టరీలు ఉండడం, వ్యవసాయ మార్కెట్ యార్డు ఉండడం వల్ల ఉపాధికి అవకాశం ఉంటుందని అక్కడ నివాసాలు చేసుకునే వారి సంఖ్య పెరిగింది. నివాసాల సంఖ్య పెరిగినప్పటికీ ఆ కాలనీలో రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణం మాత్రం మరిచారు. ఇళ్ల మధ్యనే ముళ్ల కంపలు విస్తరించాయి. విష పురుగులు సంచరిస్తున్నాయి. కాలనీ సందర్శనకు వచ్చిన ఎమ్మెల్యే, అధికారులకు విన్నవిస్తున్నప్పటికీ పట్టించుకునే వారే లేరని కాలనీవాసులు వాపోతున్నారు. మురుగు కాలువ లేకపోవడం వల్ల వర్షం వచ్చినప్పుడు నీరు ఇళ్ల ముందే నిలిచి రోడ్డు బురదమయంగా మారుతోంది. వ్యక్తిగత మురుగుదొడ్లు లేకపోవడంతో ఆరుబయట ముళ్లకంపల చాటున అవసరాలు తీర్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని మహిళలు చెబుతున్నారు.

ఆధిపత్య పోరులో నలుగుతున్న కాలనీ

అమరావతి నగర్‌లో రాజకీయ ఆధిపత్య పోరు నడుస్తోంది. కౌన్సిలర్ ఎవరు ఎన్నికయినా తాము చెప్పిందే జరగాలంటూ కొందరి హవా నడుస్తుందని స్థానికులు చెబుతున్నారు. ఐదేళ్లు వైసిపి అధికారంలో ఉన్నా అమరావతిని నిర్లక్ష్యం చేశారని వాపోతున్నారు. కాలనీ అభివృద్ధికి స్థానికులు సహకరించాలని కౌన్సిలర్ లలితమ్మ కోరుతున్నా అక్కడ కార్యరూపం దాలుస్తుందో లేదో అన్నది వేచి చూడాల్సిన పరిస్థితి దాపురించింది.

రూ.4 కోట్లు అవసరం

- లాలితమ్మ కౌన్సిలర్

అమరావతి నగర్‌లో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు పూర్తిస్థాయిలో నిర్మాణం జరగాలంటే రూ.4 కోట్లు అవసరం. ఇంతవరకు రాజకీయ పరిస్థితులు అనుకూలించకపోవడంతో నిధులు మంజూరు కాలేదు. సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే రూ.30 లక్షల పనులకు టెండర్లు పూర్తయ్యాయి. మరో రూ.20 లక్షల పనులు చేసేందుకు ఆమోదం లభించింది. అందరి సహకారంతో అమరావతి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తాం.

నడవలేని పరిస్థితి

- లక్ష్మీ, స్థానికురాలు

న్యూ అమరావతి కాలనీలో చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లు బురదమయమవుతున్నాయి. నల్ల రేగడి భూమి కావడం వల్ల చిన్నపాటి వర్షానికే తడిచి నీరు నిలుస్తోంది. అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఉంటుంది. కాలువలు నిర్మించాలని ఎన్నిసార్లు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లినా అధికారులు పట్టించుకోలేదు. రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణం చేపట్టి కాలనీలో సమస్యలు పరిష్కరించాలి.

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి : తహశీల్దార్

ప్రజాశక్తి - చిప్పగిరి

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని ప్రభుత్వం చెబుతుండడంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ తెలిపారు. సోమవారం ఆయన తహశీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పుడు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు వెళ్లకూడదని తెలిపారు. మట్టి మిద్దెల్లో నివసిస్తున్న వారు, శిథిలావస్థకు చేరిన గృహాలు, నిర్మాణాల్లో ఉన్నవారు, గృహాల్లో ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. వర్షాల కారణంగా ఏమైనా ప్రమాదాలు సంభవించి, సహాయ, సహకారాలు అవసరమైన వారు తహశీల్దార్ కార్యాలయంలో తెలియజేయాలని కోరారు. విద్యుత్ సరఫరా ఉన్న ఇనుప స్తంభాల దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. గొర్రెల కాపరులు వాతావరణం తెలుసుకొని మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వీధులు చెత్తమయం

- ఈగలు, దోమలు వృద్ధి- రోగాలబారిన ప్రజలు

ప్రజాశక్తి-ఆలూరు

వీధులు చెత్తమయమయ్యాయి. వీధులను శుభ్రం చేయకపోవడంతో చెత్త పేరుకుపోయింది. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. ప్రభుత్వం చెత్త సంపద కేంద్రాలను, ప్రతి ఇంటికీ పొడి, తడి చెత్త కోసం టబ్బులు ఇచ్చింది. ట్రాలీ సైకిళ్ల ఏర్పాటు చేసింది. ఆలూరులో, గ్రామాల్లో ఎక్కడ వేసిన చెత్త అక్కడే మురిగిపోతోంది. పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. ముందస్తు వర్షాలు కురవడంతో డ్రెయినేజీల్లో, ఇళ్ల మధ్యలో పడవేసిన చెత్తతో దోమలు, ఈగలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. రోగాలతో ప్రజలు ఆర్ఎంపిల వద్దకు, ప్రభుత్వాస్పత్రులకు క్యూ కడుతున్నారు. పంచాయతీ అధికారులు చుట్టపు చూపుగా వచ్చి వెళుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లి, ఫాగింగ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చెత్తమయమైన వీధులు

ఎడతెరపీ లేని 'చిరుజల్లులు'

ప్రజాశక్తి - కౌతాళం

పశ్చిమ ప్రాంతమంతా ఎడతెరపీ లేకుండా చిరు జల్లులు కురుస్తూనే ఉన్నాయి. రెండు రోజుల క్రితం వరకు ఎండకు, వేడి గాలులకు ఉక్కపోతకు గురైన ప్రజలు చిరు జల్లులతో ఒక్కసారిగా చల్లబడ్డారు. ఆకాశమంత మేఘావృతమై చల్లటి వాతావరణం ఉండడంతో ప్రజలంతా ఇంటికే పరిమితమయ్యారు. చిరుజల్లులతో ఒక మోస్తారు వర్షం కురుస్తూ.. చాలా రోజులకు అత్యధిక వర్షపాతం నమోదయ్యే చిరపుంజిని తలపించేలా వర్షం పడుతూనే ఉంది. చాలా గ్రామాల్లో చిత్తడి చిత్తడిగా ఉండడంతో ప్రజలు బయట తిరగడానికి ఇష్టపడడం లేదు..!

పడకేసిన పారిశుధ్యం

- పేరుకుపోయిన వ్యర్థాలు

- శుభ్రం చేయని పారిశుధ్య సిబ్బంది

ప్రజాశక్తి - ఆదోని

పట్టణ శివారులోని రాజసాహెబ్ నగర్, రాజశ్రీ హోటల్, మాయ వైన్స్ వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువల్లో వేయరాదని మున్సిపల్, శానిటేషన్ అధికారులు అవగాహన కల్పిస్తున్నా పట్టించుకున్న వారు కరువయ్యారు. ప్లాస్టిక్ విక్రయాలు నిషేధం అంటున్నప్పటికీ గ్లాసులు, ప్లేట్లు, ప్లాస్టిక్ కవర్లు విచ్చలవిడిగా అమ్మకాలు సాగుతున్నాయి. నిఘా ఉంచాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వల్ల వ్యాపారులు యథేచ్ఛగా విక్రయాలు కొనసాగిస్తున్నారు. పారిశుధ్యానికి పెద్దపీట వేస్తామని, ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ ఆదోని కార్యక్రమం అధికారులు నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడంతో చెత్త పేరుకుపోయిందన్న విమర్శలు తలెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు నివాసాలు ఉండే ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు కాలువలను శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు చేపడుతున్నారు. స్లమ్ ఏరియాలో మాత్రం అక్కడక్కడ పని చేస్తూ చేతులు దులుపుకుంటున్నట్లు చెబుతున్నారు. తిమ్మారెడ్డి బస్టాండ్ నుంచి క్రాంతి నగర్‌లోకి వచ్చే ద్వారంలో మురుగునీటితో రోడ్డు నిండి ఉంటుంది. అటువైపు వెళ్లేవారు మురుగులోనే నడవాల్సిన పరిస్థితి ఉంది. కాలువలో మురుగు పేరుకుపోవడం, రోడ్డుపై నీరు పారేందుకు అవకాశం లేకపోవడంతో నీరు నిలుస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యం వీడి రోడ్లు, డ్రెయినేజీలు శుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు.

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సబ్సిడీతో సరఫరా చేయాలి

- రైతుసంఘం, సిపిఐ

ప్రజాశక్తి - దేవనకొండ

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు 90 శాతం సబ్సిడీతో రైతులకు సరఫరా చేయాలని ఎపి రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు వై.కండప్ప, సిపిఐ మండల కార్యదర్శి ఎం.నరసరావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ, రైతుసంఘం ఆధ్వర్యంలో ఎఒ కార్యాలయం ముందు రైతులతో కలిసి వ్యవసాయ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నప్పటికీ ఇప్పటివరకు విత్తనాలు, ఎరువుల పంపిణీకి సిద్ధం చేసిన దాఖలాలు కనిపించడం లేదన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పంట పెట్టుబడి సహాయం కింద రూ.20 వేలు రైతుల ఖాతాలకు జమ చేయాలని కోరారు. మండలంలో నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మే దుకాణాలపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సబ్సిడీ ఎరువులు అందించాలన్నారు. సిపిఐ, రైతు సంఘం నాయకులు ప్రసాద్, శేఖర్, కృష్ణ, రఫీ, అనుమప్ప, దుబ్బన్న, రవి, నల్లారెడ్డి, మద్దిలేటి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంత్రాలయం

మృతుడు బావిగడ్డ రవి కుటుంబానికి టిడిపి నాయకులు ఎన్.రఘునాథ్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని కలుదేవకుంట గ్రామంలోని టిడిపి నాయకులు బావిగడ్డ రాఘన్న సోదరులు బావిగడ్డ రవి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న రఘునాథ్ రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకొని రవి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అందించి ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రవికి భార్య లక్ష్మి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. టిడిపి నాయకులు బావిగడ్డ రాఘన్న పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న రఘునాథ్‌రెడ్డి

సభ్యత్వం రక్షణ కవచం

- 12వ వార్డులో టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపి సభ్యత్వం అంటే రక్షణ కవచం లాంటిదని టిడిపి 12వ వార్డు ఇన్‌ఛార్జీ, కో ఆపరేటివ్ స్టోర్స్ ఛైర్మన్ గట్టు అల్తాఫ్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు 12వ వార్డులో నూతన టిడిపి సభ్యత నమోదు కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ... ఎమ్మిగనూరు మండలం పరమాన్ దొడ్డి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని, సభ్యత్వ నమోదు కింద రూ.5 లక్షల పరిహారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ చేతులమీదుగా అందించినట్లు తెలిపారు.

సభ్యత్వ కార్డులను పంపిణీ చేస్తున్న నాయకులు

కెజిబివిలో సీట్లు భర్తీ

- ప్రిన్సిపల్ శైలజ

ప్రజాశక్తి - నందవరం

ప్రిన్సిపల్ శైలజ

ప్రిన్సిపల్ సౌజన్య

ప్రిన్సిపల్ సునీత

నందవరం కెజిబివి పాఠశాలలో సీట్లు భర్తీ అయినట్లు ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడారు. కెజిబివి పాఠశాల ప్రవేశానికి విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని గత నెలలో ప్రకటించినట్లు తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇతర తరగతి సీట్లు భర్తీ అయినట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ 19 సీట్లు ఖాళీ ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఆఫ్ లైన్ ద్వారా పాఠశాల దగ్గరికి వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. **చిప్పగిరి** మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 2025-26 సంవత్సరానికి గాను సీట్లనీ భర్తీ అయ్యాయని ప్రిన్సిపల్ సౌజన్య తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను 6వ తరగతిలో 40 సీట్లు పూర్తయ్యాయన్నారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఎంపిసి గ్రూపులో 17 సీట్లు ఖాళీ ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు ఎంపిసి గ్రూపునకు దరఖాస్తు చేసుకోవడానికి వెసలుబాటు ఉందన్నారు. **దేవనకొండ**లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 6వ తరగతికి సంబంధించిన 40 సీట్లు అన్ని భర్తీ అయినట్లు ప్రిన్సిపల్ సునీత తెలిపారు. ఆమె మాట్లాడుతూ... ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూపులో 40 సీట్లకు గాను 30 సీట్లు భర్తీ అయ్యాయని, మిగిలిన 10 సీట్లు రెండో విడతలో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న బాలికలను ఎంపిక చేస్తామని తెలిపారు. పాఠశాలలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థినులు గమనించాలన్నారు. **కౌతాళం** కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ సీట్ల కోసం ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఒ పుష్పలత కోరారు. సోమవారం ఆమె మాట్లాడారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 40 సీట్లకు గాను 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడంతో భర్తీ చేసినట్లు చెప్పారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు.

'మహానాడు'కు తరలిరండి : టిడిపి

ప్రజాశక్తి - కౌతాళం


కౌతాళంలో మాట్లాడుతున్న నాయకులు

దేవనకొండలో మాట్లాడుతున్న నాయకులు

టిడిపి ఆధ్వర్యంలో కడపలో నిర్వహించే మహానాడు సంగ్రామానికి తరలి రావాలని టిడిపి నాయకులు సురేష్ నాయుడు, అడివప్ప గౌడ్, తుంగభద్ర ప్రాజెక్టు ఛైర్మన్ టిప్పు సుల్తాన్, వెంకటపతి రాజు, చౌదరి బసవరాజు కోరారు. సోమవారం టిడిపి కార్యాలయంలో వారు మాట్లాడారు. టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో వేలాదిగా తరలి వెళ్లి మహానాడు వేడుకను జయప్రదం చేయాలని కోరారు. టిడిపి సీనియర్ నాయకులు ఉలిగయ్య పిలుపు మేరకు ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు తరలిరావాలని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు పట్టాభి, రామలింగ, కురువ వీరేష్, నాగేంద్ర రెడ్డి, చంద్రన్న, చంద్రప్ప గౌడ్, తోవి శంకర్, నరసన్న, అయ్యప్ప, ముకన్న, ఈరన్న, నరసింహ, లక్కే గోవిందు, రంగస్వామి, అంబరేష్ పాల్గొన్నారు. **దేవనకొండ**లోని శ్రీలక్ష్మీ రంగ కల్యాణ మండపం ఆవరణలో సమావేశం నిర్వహించారు. టిడిపి మండల నాయకులు బడి గింజల రంగన్న, ఈదుల దేవరబండ సుభాను, మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్, వెలమకూర్ సర్పంచి భాస్కర్ మాట్లాడారు. టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్ నాయకత్వంలో మండలం నుంచి టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో

మాట్లాడుతున్న రాఘవేంద్రరెడ్డి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తహశీల్దార్ రవి

ప్రజాశక్తి - మంత్రాలయం

అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఎస్.రవి సూచించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26 నుంచి మండలంలో భారీ వర్షాలు, గాలివానలు, పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. నదులు, వాగులు, వంకల వద్ద నివాసితులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని, పిల్లలు ఈతకోసం, చేపలు పట్టేందుకు నదుల్లోకి వెళ్లకూడదని చెప్పారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున వర్షం కురిసే సమయంలో చెట్ల కింద, ఎత్తయిన నిర్మాణాలు ఉన్న చోట తలదాచుకోకూడదని, సురక్షితమైన బిల్డింగులలో తలదాచుకోవాలని సూచించారు. రోడ్లపై ప్రవహించే నీటి కాలువలు, వంకల వద్ద అప్రమత్తంగా ఉండాలని, రహదారులపై ప్రవహించే నీటిలో ప్రయాణం చేయవద్దని తెలిపారు. ఈ విషయంపై అన్ని గ్రామాల్లో దండోరా, దేవాలయాలు, మసీదులు, చర్చీల్లో ఉండే మైకుల ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో గ్రామ రెవెన్యూ అధికారులను లేదా స్థానిక విపత్తు నిర్వహణ అధికారులను సంప్రదించాలని కోరారు.

'ఎండియు' ద్వారానే రేషన్ పంపిణీ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - దేవనకొండ

ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు 9 రకాల నిత్యావసర సరుకులను ఎండియు వాహనాల ద్వారానే పంపిణీ చేయాలని సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు పాండురంగడు, అశోక్, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు నాగేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. గత వైసిపి హయాంలో తీసుకొచ్చిన ఎండియు వాహనాల ద్వారా ప్రతినెలా ప్రజల ఇంటి దగ్గరికి వెళ్లి ప్రభుత్వం ఏ సరుకులు ఇచ్చినా ప్రజలకు అందించేవారని తెలిపారు. అలాంటి ఎండియు ఆపరేటర్లను అర్థాంతరంగా జూన్ 1 నుంచి తొలగిస్తున్నామని చెప్పడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల దాదాపు 20 వేల మంది రోడ్డున పడ్డారని తెలిపారు. వీరిపై ఆధారపడిన వేల కుటుంబీకులు చాలా ఇబ్బందులు పడతాయని చెప్పారు. ఎండియు వాహనాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆలోచించకుండా ఇంటికి సాగనంపడం కూటమి ప్రభుత్వ నిరంకుశ విధానానికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఎండియు వాహనాలను కొనసాగించాలని, కార్మికులను వారి కుటుంబాలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న నాయకులు

నాణ్యమైన పత్తి విత్తనాలివ్వాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - ఆస్పరి

రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు ఇవ్వాలని రైతుసంఘం మండల కార్యదర్శి రంగస్వామి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు నకిలీ పత్తి విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువులను ఎంఆర్‌పి ధరకే అమ్మాలని, ఎక్కువ ధరకు అమ్మిన వారి లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుభరోసా కేంద్రంలో రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. లేకపోతే రైతులతో కలిసి వ్యవసాయ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

'బెల్టు' నిర్వాహకులను కట్టడి చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం బెల్టు షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు వీరేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని ఎక్సైజ్ ప్రొహిబిషన్ సిఐ సైదులుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో బెల్టుషాపులు విచ్చలవిడిగా ఉన్నాయన్నారు. కర్ణాటక మద్యం ఏరులై పారుతోందని, అక్కడ మందు బాబుల వికృత చేష్టలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వార్డుల్లో బెల్టు షాపులను ఎత్తేయాలని కోరితే నామమాత్రంగా దాడులు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బెల్టుషాపుల నిర్వాహకులు అవేమీ లెక్కచేయకుండా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని చెప్పారు. సంబంధిత అధికారులు బెల్టుషాపులపై ఉక్కుపాదం మోపాలని కోరారు. లేకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సిఐ సైదుల్ మాట్లాడుతూ... అనధికారికంగా మద్యం విక్రయాలు చట్టరీత్యా నేరమన్నారు. కర్ణాటక మద్యం తరలింపు, విక్రయాల ను కట్టడి చేశామని, కళ్లుగప్పి ఎవరైనా క్రయవిక్రయా లు కొనసాగిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. నాయ కులు వెంకటేష్, మోహన్ ఉన్నారు.

సిఐకి వినతిపత్రం ఇస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

పైపులైన్ ఏర్పాటు చేయాలి

ఆదోని మున్సిపాలిటీ పర్వతాపురంలో పైపులైన్ లీకేజీ సమస్యను పరిష్కరించాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం ఇచ్చారు. డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు వీరేష్, నాయకులు వెంకటేష్, మోహన్ మాట్లాడారు. పైపులైన్ లీకేజీ కారణంగా తాగునీరందక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్త పైపులైన్ కనెక్షన్ ఇవ్వాలని కోరుతున్నా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. నీటి సమస్య వల్ల కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టి కొత్త పైపు లైన్ వేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాలనీవాసులను కలుపుకొని మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్ గద్వాల బ్రాంచ్ వారు Sri Shaik Nabi Rasool S/o Khasim Saheb ఇచ్చు LOAN వ్యవహా రంలో తనపై గల ఆస్తిని తనఖా పెటు టకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల తేదీ: 27-05-2025 నుంచి 29-05-2025 వరకు మా ఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The NALA Land Sy.No.438/B, revision Sy.No.438/B5E now present sub Division Sy.No.438/B5B total extent of Ac.0-47 1/2 cents situated at Panchalingala Village, Kurnool Mandal and District, A.P.

boundaries:

East: Remaining same Survey Number Adike Adiseshulu share land

West: Remaining same Survey Number Mandla Srinivasulu share land

North: Road

South: Remaining same Survey Number G.Kirankumar

B.SATYANARAYANA,ADVOCATE
cell no: 9440776007

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE. ADONI
O.S.NO. 8/2024

Between;
Samudrala Nagaraju and another. ...Plaintiffs
Vs
Devendra and Others. ...Defendants

Notice

Defendants D2 Mohan, D3Begari Baskar, D12 Salam Begum, D13 Uligaddala Rathna, D16 Bogolu Jayakrishna Reddy, D17 Dudekula Raheem Bee, D24Golla Eranna, D25Golla Nagaraju, D29 Yerukula Venkatesh, are hereby informed that the above suit is filed for partition of the lands of Mandigiri Village in Adoni Mandal bearing survey number 340/1, 341/3, 340/1D, and 341-3B measuring 2 acers 50 cents and it is posted to 16/7/2025 for the appearance of the defendants at 10:30 Am. If you fail to attend the court personally or through an advocate you will be set exparte.

Second Additional District Judge Adoni
G.V. Desai, Advocate Adoni